



# తెలుగు దినపత్రిక వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ




తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 97 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ బుధవారం- 04 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## 60 ఏళ్ల భక్తుడు- ఏడాదిలో 11,000 కి.మీ నడక- 400 దేవాలయాల సందర్శన



2

★దేవుళ్లపై అంచంచలమైన భక్తి కలిగి ఉన్న 60 ఏళ్ల వ్యక్తి

★ఏడాది వ్యవధిలో 400 ఆలయాలను సందర్శించిన వృద్ధుడు- దేవాలయాలు, సత్రాల్లో బస

ఢిల్లీ : మనం ఏడాదిలో మహా అయితే ఓ 10 లేదా 20 సార్లు గుడికెళ్తాం. వేరే జిల్లా, రాష్ట్రంలోని తీర్థయాత్రలకైతే


## ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ

# భారతీయుల భద్రతపై ఆరా!

❖ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసిన మోదీ

❖ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ

❖ ఒమన్, కువైట్‌లో ఉన్న భారతీయుల భద్రత గురించి ఆరా తీసిన మోదీ



ఢిల్లి : ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్ అల్‌హమాద్‌కు ప్రధాని ఫోన్ చేసి మాట్లాడారు. ప్రస్తుత పరిణామాలపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్, కువైట్‌లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు. అటు ఇరాన్ యుద్ధంపై విదేశాంగశాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేసింది. గల్ఫ్ ప్రాంతంలో ఈ పవిత్ర రంజాన్ మాసంలో పరిస్థితి ఇలా దిగజారడంపై ఆవేదన వ్యక్తంచేసింది. ఈ ప్రాంత భద్రత, స్థిరత్వంలో కీలక వాటా కలిగిన సమీప పొరుగు దేశంగా ఈ పరిణామాలు తమకు ఆందోళన కలిగిస్తున్నాటని పేర్కొంది. గల్ఫ్ ప్రాంతంలో దాదాపు కోటిమంది భారతీయులు ఉన్నారనీ వారి భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించింది. మిగతా..2లో

## మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది

# ఖమేనీ మృతిపై మోదీ మాట్లాడాలి

❖పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్



ఖమేనీ హత్యపై ప్రధాని మోదీ మౌనం వీడాలని వ్యాఖ్య

ఢిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా సయ్యద్ అలీ ఖమేనీ హత్యపై కేంద్రం స్పందించాలని అన్నారు. ఈ విషయంలో మోదీ సర్కార్ మౌనం పాటించడం వల్ల ప్రపంచ వేదికపై భారత్ కు ఉన్న గౌరవం తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

**'ఈ ఘర్షణపై భారత్**

నైతికంగా, స్పష్టంగా వ్యవహరించాలి. అంతర్జాతీయ చట్టాల పరిరక్షణ, మానవ ప్రాణాల రక్షణ కోసం స్పష్టంగా మాట్లాడే ధైర్యం మనకు ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమత్వం, వివాదాలు శాంతియుత పరిష్కారంపై ఆధారపడి ఉంది. ఎప్పటికీ అదే విధంగా కొనసాగాలి. ప్రపంచ వ్యవస్థను నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యకు ప్రధానమంత్రి మద్దతు ఇస్తారా? ప్రధాని మోదీ ఈ విషయంలో మాట్లాడాలి. ఇప్పుడైనా మౌనం వీడాలి. ఈ మౌనం ప్రపంచంలో భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది' అని రాహుల్ గాంధీ అన్నారు. మిగతా..2లో

## రాజ్యసభ స్థానాలు.. ఒకరికా ఇద్దరికా?



2

★నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

★రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా లేదా ఇద్దరికి ఇస్తారా అనేది రేపు తెలుస్తుందని ఆయన చెప్పారు.

## ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

▶▶సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం

▶▶ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం

▶▶సమావేశంలో పాల్గొన్న మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు



హైదరాబాద్: : సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సమావేశంలో మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంపై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలని, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లుల చెల్లించాలని పేర్కొన్నారు. మిగతా..2లో

## విద్యుత్ సంస్థలకు అభినందనలు

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని..

అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.



హైదరాబాద్, మార్చి 03: 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మిగతా..2లో

## ఇరాన్‌పై యుద్ధాన్ని బలవంతంగా రుద్దారు.. పాక్ రక్షణ శాఖ మంత్రి ఆగ్రహం



చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉన్నా బలవంతంగా యుద్ధాన్ని రుద్దారని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ అన్నారు.

దీని వెనుక జియోనిస్టు కుట్ర ఉందని చెప్పారు.

హైదరాబాద్: మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలపై పాకిస్థాన్ తొలిసారిగా స్పందించింది. చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉన్నా బలవంతంగా యుద్ధాన్ని రుద్దారని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ ప్రాబల్యాన్ని పాక్ సరిహద్దుల వరకూ విస్తరించే లక్ష్యంతో రూపొందించిన విస్తృత జియోనిస్టు ఎజెండాలో ఇది భాగమని అన్నారు. ఈ కుట్రను పాక్ అర్థం చేసుకోవాలని అన్నారు. జియోనిజమ్‌తో (ఇజ్రాయెల్ జాతీయవాదం) మానవాళికి ముప్పు పొంచి ఉందని మంత్రి ఖవాజా ఆసిఫ్ అన్నారు. మిగతా..2లో

## తెలంగాణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



భారతీయ సంప్రదాయంలో రంగుల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్న కేసీఆర్

ఈ పండుగ జీవితంలో నూతనత్వానికి సంకేతమని ట్వీట్

ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్ష

హైదరాబాద్: హోలీ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంప్రదాయంలో రంగుల పండుగకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఇది మనుషుల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించే అద్భుతమైన వేదిక అని ఆయన కొనియాడారు. ఆకులు రాలే శిశిరం ముగిసి, ప్రకృతి కొత్త చిగురులు తొడిగే వసంతానికి బాటలు వేస్తూ వచ్చే ఈ పండుగ, సామాజిక జీవితంలో నూతనత్వానికి సంకేతమని కేసీఆర్ అభివర్ణించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత నిరాశలో ఉన్న తెలంగాణ ప్రజల్లో ఈ హోలీ పండుగ సరికొత్త ఆశలను, మిగతా..2లో

## ప్రజలకు హోలీ శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్



2

★సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు

★చెడుపై మంచి గెలుపునకు సూచిక ఈ పండుగ అన్న సీఎం చంద్రబాబు

★సమత, మమతలకు హోలీ ప్రతీక అని పేర్కొన్న లోకేశ్

## చంద్రబాబు, పవన్ భేటీ

# తాజా రాజకీయ పరిణామాలపైనా చర్చ

●గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మంతనాలు

●జల్ జీవన్ మిషన్, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం, రోడ్ల నిర్మాణంపై సమాలోచనలు



వివరాలు 2లో..

అమరావతి : సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఈ క్రమంలో వారు గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. ప్రతిష్టాత్మకమైన జల్ జీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం పక్కనబెట్టగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యేక దృష్టిసారించింది. గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 55 లీటర్ల తలసరి నీటి వినియోగమే లక్ష్యంగా పథకానికి రూపకల్పన చేశారు. పథకం 100 శాతం అమలు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప ముఖ్యమంత్రి



2లో

★జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

★ఈ నెల 5న తన కుమారుడి వివాహానికి రావాలంటూ ఆహ్వానం

★శుభాకాంక్షలు తెలిపిన జగన్

మొదటి పేజీ తరువాయి

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప ముఖ్యమంత్రి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జగన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన కుమారుడి వివాహానికి రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ భట్టివిక్రమార్క ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ప్రజలకు హోలీ శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

అమరావతి : హోలీ పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగను పురస్కరించుకుని ఈరోజు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తమ సందేశాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ.. 'హోలీ పర్వదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. చెడుపై మంచి గెలుపునకు సూచికగా 'కామ దహనం'తో ప్రారంభమయ్యే హోలీ పండుగ మనందరి జీవితాల్లో కొత్త రంగులు అద్దుతుంది. బంధుమిత్రులతో, సాటివారితో ఆనందం పంచుకుని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను' అని తన పోస్టులో పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ తన సందేశంలో.. 'వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల సంబరం హోలీ. చెడుపై గెలిచిన మంచికి సంకేతం హోలీ. సమత, మమతలకు చిహ్నంగా, పేదా, పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు చూడకుండా రంగుల్లో అంతా కలిసిపోయి ఆనందాలను పంచుకునే హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు' అని తెలిపారు.

## ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోదీ భారతీయుల భద్రతపై ఆరా!

భారతదేశ వాణిజ్యం, ఇంధన సరఫరా గొలుసులు ఈ ప్రాంతంపై ఆధారపడి ఉన్నాయన్న విదేశాంగశాఖ.. ఇక్కడి అంతరాయాలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాలను చూపుతాయని తెలిపింది. వాణిజ్య ఓడలపై దాడులను ఖండిస్తున్నామని, ఇప్పటికే పలువురు భారతీయులు మృతిచెందారని వివరించింది.

## విద్యుత్ సంస్థలకు అభినందనలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

## ఇరాన్‌పై యుద్ధాన్ని బలవంతంగా రుద్దారు.. పాక్ రక్షణ శాఖ మంత్రి ఆగ్రహం

పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయెల్ దేశాన్ని ఏర్పాటు చేసిన నాటి నుంచీ నేటి వరకూ ఇస్లామిక్ ప్రపంచం ఎదుర్కొన్న ప్రతి యుద్ధం వెనుక జియోనిస్ట్ భావజాలం పాత్ర ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉందని అన్నారు. దాదాపు 100 ఏళ్లుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను జియోనిస్టు భావజాలమే నియంత్రిస్తోందని చెప్పారు. ప్రపంచంలోని శక్తిమంతమైన దేశాలు ఈ సిద్ధాంతానికి బందీలుగా మారాయని వ్యాఖ్యానించారు. అఫ్గానిస్థాన్, ఇరాన్, భారత్‌లు కేంద్రంగా ఉన్న ఎజెండాకు పాక్ టార్గెట్ అవుతుందని కూడా మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు. అన్ని వైపులా శత్రువులు చుట్టుముడతారని అన్నారు. చివరకు పాక్ ఒక సామంత రాజ్యంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అయితే, పాకిస్థాన్ సైనిక, అణు శక్తిని ప్రపంచమంతా గుర్తించిందని కూడా పాక్ మంత్రి చెప్పారు. పాక్ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు అమరులైన ప్రతి ఒక్కరికీ దేశం రుణపడి ఉంటుందని మంత్రి అన్నారు. పాక్ ఎప్పటికీ శక్తిమంతంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

విశ్వాసాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా సహోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని, ఈ రంగుల వేడుక అందరి నడుమ ఆప్యాయతలను మరింతగా విరజిమ్మాలని కేసీఆర్ తన సందేశంలో పేర్కొన్నారు. ప్రకృతిలో వచ్చే మార్పుల వలెనే ప్రజల జీవితాల్లో కూడా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు.

## పశ్చిమాసియాలో తీవ్ర రూపం దాల్చుతున్న యుద్ధం

ఢిల్లీ : పశ్చిమాసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. క్షిపణులు, బాంబుల వర్షంతో భీతావాహ వాతావరణం నెలకొంది. బహ్రెయిన్, దుబాయ్, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా, అబుధాబి తదితర దేశాల్లో ఎప్పుడు, ఎటు వైపు నుంచి బాంబుల వర్షం కురుస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఆయా దేశాల్లో అమెరికన్ స్థావరాలే కాకుండా నివాస సముదాయాలే లక్ష్యంగా కూడా దాడులు జరుగుతున్నాయి.గల్ఫ్ దేశాల పరిధిలో దాదాపు 10 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. కువైట్ లో అత్యధికంగా 7 లక్షల మంది ఉంటున్నారు. బహ్రెయిన్ లో విద్యాలయాలు, కార్యాలయాలకు సెలవులు ప్రకటించారు. దుబాయ్ లో బయట తిరగటం నిషేధించారు. ఖతార్ లో కంపెనీలు అన్ని మూత పడ్డాయి. కువైట్ లో నిరంతరం పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. ఎవరూ బయట తిరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, రాష్ట్రానికి చెందిన ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టీ) అప్రమత్తమయ్యాయి. తగు సూచనలు జారీ చేస్తున్నాయి. యుద్ధం మరింత కాలం కొనసాగుతుందేమో అన్న భయంతో అక్కడ ఉన్న ప్రవాసాంధ్రులు స్వస్థలాలకు తిరిగి వచ్చేందుకు భారత రాయబార కార్యాలయాలను సంప్రదిస్తున్నారు. గా కడప జిల్లా బద్వేలులోని లక్కవారిపల్లెకు చెందిన నాగరాజు పని చేస్తున్నారు. ఆయన విధుల్లో ఉండగానే విమానాశ్రయం పై క్షిపణి దాడి జరిగింది. ప్రాణాలతో బతికి బయట పడ్డారు. 14 రోజులు ఎవరూ బయటికి రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. అన్ని పనులను నిలిపి వేశారని తెలిపారు. వారానికి సరిపడా సరుకుల్ని సిద్ధం చేసుకోమన్నారు: అనకాపల్లి జిల్లా నాతవరానికి చెందిన శెట్టి సతీశ్ 9 ఏళ్లుగా బహ్రెయిన్ లో ఉంటూ గల్ఫ్ ఫార్మసీలో పని చేస్తున్నారు. ఆయన నివాసానికి 2 కిలోమీటర్ల దూరంలో బాంబుల వర్షం కురిసింది. పొగ ఎగిసిపడుతూనే ఉందని అన్నారు. దాడుల సమయంలో ప్రభుత్వం ముందుగానే హెచ్చరికలు జారీ చేస్తోందని తెలిపారు. సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని సూచించింది. వారానికి సరిపరడా సరుకుల్ని సిద్ధం చేసుకోమన్నారు. ఇక్కడ 50 వేల మంది వరకు తెలుగువారు ఉన్నారు. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియక ఆందోళన చెందుతున్నామన్నారు. ఇక్కడి ఇండియన్ ఎంబసీ హెల్ప్ లైన్ నంబరు పెట్టి, మద్దతుగా నిలుస్తోందని అన్నారు. ఎప్పుడేం జరుగుతుందోననే ఆందోళన: నర్సీపట్నం చెందిన గోపాన శివప్రసాద్ బహ్రెయిన్ లోని అమెరికా ఎక్స్ ప్రెస్ కంపెనీలో పని చేస్తున్నారు. మేముంటున్న ప్రాంతానికి 6 కిలో మీటర్ల దూరంలో క్షిపణి, డ్రోన్ దాడులు హోరెత్తుతున్నారన్నారు. స్వస్థలానికి వచ్చేద్దామని బయలు దేరే సమయానికి డ్రోన్ దాడితో విమానాశ్రయం కూడా పాక్షికంగా దెబ్బ తింది. విమానాల రాకపోకల్ని నిలిపి వేశారు. ఎప్పుడేం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నామన్నారు. మేమున్న చోటే రాజమహేంద్రవరానికి చెందిన పలువురు ఉన్నారు. ఒకరికొకరం ధైర్యం చెప్పుకుంటూ ఉంటున్నామని అన్నారు. పెద్ద పెద్ద శబ్దాలు వినిపిస్తున్నాయి: శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన మునిరాజ్ అబుధాబిలోని గ్యాస్ కంపెనీలో పని చేస్తున్నారు. యుద్ధ విమానాలు భారీ శబ్దంతో పై నుంచి వెళ్తుంటే చాలా భయమేస్తోందన్నారు. మేం సిటీకి దూరంగా ఉన్నాం. పరిస్థితి చక్కబడితే కంపెనీ వారు స్వస్థలాలకు పంపిస్తామని చెబుతున్నారు. ఇక్కడి పరిస్థితిని తెలియజేసేందుకు ఫోన్లకు అనుమతి ఇవ్వడం లేదు. ప్రభుత్వం స్పందించి మమ్మల్ని స్వస్థలాలకు తీసుకెళ్లాలి. బయటికి రావడం నిషేధించారు: శ్రీకాకుళానికి చెందిన విశ్వేశ్ దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నారు. "యుద్ధ వాతావరణం ఉండటంతో ఇక్కడ ప్రభుత్వం ఎవరిని కూడా బయటకు రావద్దని నిషేధాజ్ఞలు విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఇళ్లలేనే ఉండాలని అన్నారు. ఆదివారం అక్కడక్కడా బాంబులు పడ్డాయి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని" విశ్వేశ్ అన్నారు.నిరంతరం సైరన్ల మోత: డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చెందిన సాయి 2 ఏళ్లుగా కువైట్ లో పని చేస్తున్నారు. "యుద్ధ నేపథ్యంలో కువైట్ అధికారులు సైరన్ వాహనాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప ఎవరినీ బయటకు రానివ్వడం లేదు. మేముండే ముతాలాలో రాత్రి క్షిపణి శకలాలు పడ్డాయి. భయం భయంగా బతుకుతున్నామని" సాయి తెలిపారు. ప్రత్యేక షెల్టర్లు ఏర్పాటు చేస్తున్నాం: యుద్ధ తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీఎన్ టీ సహకారంతో సురక్షిత ప్రాంతాలకు తరలిసున్నామని ఎన్ ఆర్ ఐ టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ అన్నారు. సౌదీ అరేబియాలోని ప్రవాసాంధ్రులను ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ తగు సూచనలు ఇస్తున్నామన్నారు. అబుధాబిలో చిక్కుకున్న వారిని ఒమన్ వరకు వాహనాల్లో తీసుకెళ్లి అక్కడి నుంచి విమానాల్లో హైదరాబాద్ కు 200 మందిని తరలించామన్నారు.

# చంద్రబాబు, పవన్ భేటీ
# తాజా రాజకీయ పరిణామాలపైనా చర్చ

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పరిణామాల చర్చ: ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో 4 వేల కోట్ల నిధులు కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా మ్యాజిక్ డ్రైన్లు, రోడ్ల నిర్మాణం - నిర్వహణపైనా సీఎంతో డిప్యూటీ సీఎం చర్చలు జరిపారు. ఉదయాన్నే హనుమాన్ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ అక్కడి నుంచి నేరుగా సీఎం నివాసానికి వెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపారు. తాజా రాజకీయ పరిణామాలపై కూడా వారిరువురు చర్చించినట్లు సమాచారం.

### రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో కీలక అడుగు- వన్యప్రాణులను కాపాడేందుకు 'హనుమాన్ ': పవన్ కల్యాణ్

సీఎంను కలవడానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించిన అనంతరం ఆయన వన్యప్రాణులను కాపాడేందుకు రూపొందించిన 'హనుమాన్ ఫౌండేషన్ ' ప్రాజెక్టు ప్రారంభించారు. ఇందులో భాగంగా అటవీశాఖకు వాహనాలు, అంబులెన్సులు అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని అన్నారు. పర్యావరణ, జంతు ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు. సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ: వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు చేపడతామని, ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. చిత్తూరు జిల్లా, ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగుల సమస్య పరిష్కరించామన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్న పవన్ వాటికి అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు.

# మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది- ఖమేనీ మృతిపై మోదీ మాట్లాడాలి

మొదటి పేజీ తరువాయి

పశ్చిమాసియా ఉద్రిక్తతలపై రాహుల్ ఆందోళన

అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య పెరుగుతున్న ఘర్షణలపై రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సున్నితమైన ప్రాంతాన్ని పెద్ద యుద్ధానికి దారి తీసే పరిస్థితి వైపు నెట్టివేస్తున్నాయని అన్నారు. భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు ఈ అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయని పేర్కొన్నారు. ఇరాన్ , ఇతర పశ్చిమాసియా దేశాలపై చేస్తున్న దాడులను ఖండించాల్సిందే అని చెప్పారు. ఇది మరింత హింసకు దారి తీస్తుందని తెలిపారు. సంభాషణ, సహనం మాత్రమే శాంతికి మార్గమని రాహుల్ గాంధీ అన్నారు.



**ప్రధాని మోదీ మౌనం వీడాలంటూ సోనియా వ్యాఖ్య**

ఖమేనీ లక్ష్యంగా చేసిన హత్యపై నరేంద్ర మోదీ ప్రభుత్వం మౌనం వహిస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా స్పందించారు. మౌనంగా ఉండటం అనేది తటస్థ వైఖరి కాదని, పరాజయమని అన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ చేపట్టిన భారీ దాడిని ప్రధాని మోదీ విస్మరించారని ఆరోపించారు. కేవలం యూఏఈపై ఇరాన్ ప్రతీకార దాడిని ఖండించడానికి మాత్రమే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రభుత్వానికి నిస్సందేహంగా మద్దతు ప్రకటించారని అన్నారు. హత్యకు కేవలం 48 గంటల ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన నుంచి తిరిగి వచ్చారని తెలిపారు. నాలుగో రోజు కూడా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్ అధికారిక మీడియా భవనం సహా క్షిపణులు, రాడార్ వ్యవస్థలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానికదాడులు చేశాయి. ఇక ఇరాన్‌లో ఇప్పటి వరకు 787మంది మృతి చెందారు. ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేస్తూనే ఉంది. అమెరికా సైనిక స్థావరాలపై లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ఇదిలా ఉండగా హర్మూజ్ జలసంధిని మూసివేసినట్లు ప్రటించింది. మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌పై కూడా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఉద్ధృతం చేసింది. తాజాగా భూతలదాడులు చేపట్టింది. హెజ్బొల్లా కమాండ్ సెంటర్‌తో సహా ఆయుధ నిల్వ కేంద్రాన్ని ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ వైమానిక స్థావరం దిశగా డ్రోన్లు ప్రయోగించినట్లు హెజ్బొల్లా తెలిపింది. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా దాడులు కొనసాగుతాయని ప్రకటించింది. దాడులు ఆపకుంటే ప్రతీకారచర్యలు తీవ్రంగా ఉంటాయని హెజ్బొల్లా హెచ్చరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 52మంది మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ తెలిపింది. మరో 154 మంది గాయపడ్డారని వెల్లడించింది.

# రాజ్యసభ స్థానాలు.. ఒకరికా ఇద్దరికా?

మొదటి పేజీ తరువాయి




హైదరాబాద్, మార్చి 3: రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా లేదా ఇద్దరికి ఇస్తారా అనేది రేపు (బుధవారం) తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు.

**మావోయిస్టులు వస్తే ఆహ్వానిస్తాం..**

నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# 60 ఏళ్ల భక్తుడు- ఏడాదిలో 11,000 కి.మీ నడక
# 400 దేవాలయాల సందర్శన

మొదటి పేజీ తరువాయి

ఇంకా తక్కువ సార్లే వెళ్తాం. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన 60 ఏళ్ల భక్తుడు ఏడాది వ్యవధిలో 400 గుడులను సందర్శించాడు. అందుకోసం 11,000 కి.మీలు నడిచాడు. అంతలా దైవ భక్తిని చూపించిన వ్యక్తి గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**ఆరు పదుల వయసులో చలాకీగా**

సుందర్‌లాల్ స్వస్థలం విదిష జిల్లాలోని ఖేర్వా హాత్ గ్రామం. ఆయన దైవ భక్తుడు. ఏడాది వ్యవధిలో ఆయన అయోధ్య రామమందిరం, కాశీ సహా 400 గుడులను సందర్శించాడు. ఈ మతపరమైన తీర్థయాత్రలకు కాలినడకనే వెళ్తున్నాడు. 60 ఏళ్ల వయసులో కాళ్లు, మోకాలు నొప్పులతో చాలా మంది ఇంట్లో కూర్చొంటున్న సమయంలో సుందర్‌లాల్ మాత్రం అందుకు భిన్నం. ఆరు పదులు ఏజ్‌లోనూ యువకుడిలా నడుస్తూ దైవ దర్శనాలు చేసుకుంటున్నాడు.

**ఏ సీజన్ అయినా డోంట్ కేర్!**

వయసు పైబడినా పర్వతారోహణలు, ఎండ, చలితో సహా వివిధ వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ సుందర్‌లాల్ తన మతపరమైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. ఉత్తర హిమాలయ ప్రాంతాల కఠినమైన చలి అయినా, దక్షిణ భారతదేశంలోని మండే ఎండలైనా అతని ప్రయాణ వేగం ఎప్పుడూ తగ్గలేదు. అంతటి వయసులోనూ 11,000 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం సుందర్‌లాల్ అజేయమైన సంకల్ప శక్తికి, దేవునిపై ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమని చెప్పొచ్చు. సుందర్‌లాల్ భక్తి ప్రయాణం ప్రాథమిక లక్ష్యం దేవాలయాలను సందర్శించడమే కాదు. దేశ ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని దగ్గర నుంచి పరిశీలించడం కూడా.

దేవుళ్లపై అంచంచలమైన భక్తి కలిగి ఉన్న 60 ఏళ్ల వ్యక్తి

అయితే ఇన్ని వేల కిలోమీటర్ల మతపరమైన పాదయాత్రలో సుందర్‌లాల్ ఒక్క రూపాయి కూడా ఎప్పుడూ ఖర్చు చేయలేదు. నడుస్తున్నప్పుడు దారి మధ్యలో భక్తులు, గ్రామస్థులు అందించే అహారాన్ని తింటాడు. అలాగే దేవాలయాలు, ధర్మశాలలు, సత్రాల్లో రాత్రివేళల్లో బస చేస్తాడు. సుందర్‌లాల్ ప్రతి రోజు ఉదయం 3-4 గంటలకు నడకను ప్రారంభిస్తాడు.

**'ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని ఎప్పుడూ ఊహించలేదు'**

ఏడాది క్రితం తన మతపరమైన ప్రయాణం ప్రారంభమైందని సుందర్‌లాల్ తెలిపాడు. దేవుడిని ఆరాధించాలనే బలమైన కోరిక తనను ఇంటి నుంచి బయలుదేరడానికి ప్రేరేపించిందని వెల్లడించాడు. తాను ఇంత సుదీర్ఘ ప్రయాణం చేస్తానని ఎప్పుడూ ఊహించలేదన్నాడు. కానీ దేవుని దయ వల్ల అన్నీ సాధ్యమేనని అభిప్రాయపడ్డాడు. తనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారని, వారి నుంచి తాను ఈ ప్రయాణం కోసం ఆర్థిక సహాయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఈ ప్రయాణాన్ని పూర్తిగా దేవుడి మీద బారం వేసి కొనసాగిస్తున్నానని అన్నాడు.

అయోధ్యలో ఎక్కువ రోజులు ఉన్నాను : సుందర్‌లాల్

"మధ్యప్రదేశ్‌లోని స్థానిక దేవాలయాల సందర్శనతో నా ప్రయాణం ప్రారంభం అయ్యింది. ఆ తర్వాత ఉత్తర భారతదేశం వైపునకు ప్రయాణం సాగించాను. అయోధ్యలోని రామాలయాన్ని సందర్శించడం నాకు కొత్త శక్తి లభించినట్లైంది. కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నాను. అక్కడ గంగానదిలో స్నానం చేశాను. చాలా రోజులపాటు అయోధ్యలోనే ఉన్నాను. అక్కడ స్థానిక భక్తులు నాకు ఆహారం పెట్టారు" అని సుందర్‌లాల్ తెలిపాడు.

ఏడాది వ్యవధిలోనే 400 గుడులను సందర్శించిన భక్తుడు

'దేవుడి దయతో ఆరోగ్యం, శక్తి లభించింది'

సుందర్‌లాల్ ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని మధుర నుంచి రాజస్థాన్‌లోని ప్రసిద్ధ ఖాతు శ్యామ్ ఆలయం వైపునకు నడుస్తున్నాడు. "ఖాతు శ్యామ్‌జీని సందర్శించిన తర్వాత ఓంకారేశ్వర్ ఆలయాన్ని దర్శించుకుంటాను. నాకు ఎటువంటి ప్రణాళికలు లేవు. దేవుడు తీసుకెళ్లినంత దూరం నడుస్తూనే ఉంటాను. రోజుకు 30 కిలోమీటర్లు నడుస్తున్నాను. ఇంత వయసులో ఈ ప్రయాణం సవాల్‌తో కూడుకున్నదే. దేవుడి దయ నన్ను ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంచింది" అని సుందర్‌లాల్ వెల్లడించాడు.

# ఢిల్లీ కేసులో క్లీన్‌చిట్.. తిరుమల యాత్రకు సిద్ధమైన కల్వకుంట్ల కవిత

మొదటి పేజీ తరువాయి


**5న అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన కొండపైకి**

**6న తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కుల చెల్లింపు**

**తిరుమల పర్యటన తర్వాత**

**రాజకీయ భవిష్యత్‌పై ప్రకటన చేసే అవకాశం**

**రెండు నెలల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేస్తానని ఇప్పటికే ప్రకటన**



హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో ఊరట లభించిన నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ కేసు నుంచి విముక్తి లభించడంతో స్వామివారికి మొక్కు చెల్లించుకోవాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా కాలినడకన అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమల కొండకు చేరుకోవాలని సంకల్పించారు. ఆమె పర్యటన వివరాలను సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 5వ తేదీన కవిత తిరుపతికి చేరుకుంటారు. అదే రోజు సాయంత్రం అలిపిరి నుంచి కాలినడకన కొండపైకి వెళ్లనున్నారు. రాత్రికి తిరుమలలోనే బస చేసి, ఆ మరుసటి రోజు అంటే 6వ తేదీన ఉదయం శ్రీవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆమె హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. సీబీఐ సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ కవితతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి విముక్తుల్ని చేసింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని నిందితులు ఆరోపించారు. కాగా, ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న కవిత దాదాపు 6 నెలల పాటు తీహార్ జైలులో ఉన్నారు. అయితే, కవిత తిరుమల పర్యటన కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలకే పరిమితం కాదని, దీని వెనుక రాజకీయ ప్రాధాన్యత కూడా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆమె తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రానున్న రెండు నెలల్లో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల్లో చురుగ్గా ఉంటున్న ఆమె, ఈ పర్యటన తర్వాత తన రాజకీయ కార్యాచరణను మరింత వేగవంతం చేయవచ్చని అంచనా వేస్తున్నారు.

## ఎస్సీ స్మశాన వాటికను మౌలిక వసతులను కావలసిన ఏర్పాటు సర్పంచ్ కాటమోని పరశురాం యాదవ్ పరిశీలన



ఏదుల మండలం మార్చి 03( వార్త నిర్భయం)

ఏదుల మండలంలో జరుగుతున్నఎస్సీ స్మశాన వాటికను సందర్శించి అక్కడ కావాల్సిన మౌలిక వసతులను కావాల్సిన ఏర్పాట్లు గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కాటమోని పరశురాం యాదవ్ ఉపసర్పంచ్ ఊల్పాలశేషి రెడ్డి డి.ఎస్.పి వనపర్తి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ఎన్ ఎస్ యూ ఐ గోపాల్పేట మండల అధ్యక్షులు జానకిరామ్ యాదవ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్ వార్డ్ మెంబర్ కురుమూర్తి మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు మాజీ వార్డు నెంబర్ హుస్సేన్, పిల్లెల్ల సాలయ్య మరియు కావలి శీను తదితరులు గ్రామ యువకులు,పెద్దలు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

### టూరిజం శాఖ డైరీ, క్యాలెండరు కలెక్టర్ అందజేత.



నాగర్ కర్నూల్ మండలం మార్చి 03 (వార్త నిర్భయం)

సోమశిల – అలంపూర్ టూరిజం సర్క్యూట్ డెవలప్ మెంట్ పై చర్చ

సోమవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్ జిల్లాపర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్బంగా టూరిజం శాఖ డైరీ, క్యాలెండరు ను జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ జిల్లా కలెక్టర్ కుఅందించడం జరిగింది.అదే విధంగా సోమశిల – అలంపూర్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా సోమశిల, సింగోటం, జట్ పోల్, కొల్లాపూర్ కోట తదితర ప్రాంతాలను టూరిజం పరంగా అభివృద్ధి చేసే ప్రణాళిక పై కలెక్టర్ తో చర్చించడం జరిగింది.త్వరలోనే టూరిజం శాఖ తరపున జిల్లా ఫారెస్ట్, రెవిన్యూ, దేవాదాయ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సోమశిల – అలంపూర్ టూరిజం సర్క్యూట్ పై సమీక్ష సమావేశం నిర్వహిద్దామని జిల్లాకలెక్టర్ తెలియజేసారు.

## ఉపాధి పనులను పరిశీలించిన గ్రామ సర్పంచి కాటమోని పరశురాం యాదవ్



ఏదుల మండలం మార్చి 03( వార్త నిర్భయం )

ఏదుల మండల కేంద్రంలోని ఉపాధి హామీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచి కాటమోని పరశురాం యాదవ్ మరియు ఉపసర్పంచి ఉల్పాల శేశిరెడ్డి గ్రామ సర్పంచ్ పనులను పరిశీలించి సరైన సమయంలో కేటాయించిన పనులను చేసి గ్రామ అభివృద్ధి తోడ్పడాలని ప్రజలకు తెలపడం జరిగింది

## వనపర్తి ఎమ్మెల్యేతుడిమేగారెడ్డి మెరుగైన వైద్యం అందించాలని చెప్పిన డాక్టర్లకు

### - పందెం సుఖేందర్ రెడ్డి ఏదుల 12వ వార్డు మల్లేష్ కుటుంబానికి భరోస చెప్పడం జరిగింది



ఏదుల మండలం మార్చి 03 (వార్త నిర్భయం )

ఏదుల గ్రామ పన్నెండవ వార్డు మెంబర్ కొమ్ము మల్లయ్య తండ్రి కొమ్ము నారాయణ ఆరోగ్య సమస్యతో హైదరాబాద్ మెడికవర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ అందించుకుంటున్న సమయంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి మరియు ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి మరియు ఏదుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ యాదవ్ వారిని పరామర్శించి శాసనసభ్యులు.తూడి మేఘా రెడ్డి మెరుగైన వైద్యం అందించాలని చెప్పేసి డాక్టర్లకు చెప్పడం.జరిగింది

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి మృతుని కుటుంబానికి సీనియర్ యూత్, జూనియర్ యూత్ 55 వేలు ఆర్థిక సహాయం



దేవరకద్ర మార్చ్ 3 వార్త : – దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో రెండు రోజుల క్రితం విద్యుత్ ప్రమాదంలో ప్రమాదశత్తు మరణించిన మన గడ్డమీది నరేష్ కుటుంబానికి సీనియర్ యూత్ తమవంతు సహాయంగా కుర్వ గేరి సీనియర్ కురుమల యూత్ 33 వేల,500 ఆర్థిక సాయం అందజేశారు. జూనియర్ యూత్ 20 వేల 200 వందలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావిషత్తులో ఎలాంటి సహాయం అయినా చేయడానికి సిద్ధంగా యూత్ సభ్యులు ముందుంటామని అని తెలిపారు. ఈ సందర్భంగా మృతిని కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసినా ప్రతి ఒక్కరికి ప్రతీయేక ధన్యవాదాలు తెలిపారు.

# పోరాడుతున్న అంగన్వాడీల పై దాడి హేయమైన చర్య

**కా,తోట జీవన్న జిల్లా కార్యదర్శి,**

**సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్,**

పార్వతీపురం మార్చి 3 (వార్త నిర్భయం)

న్యాయమైన డిమాండ్ల సాధన కై పోరాడుతున్న అంగన్వాడీ లపై రాష్ట్ర ప్రభుత్వం దాడి చేసి, శిబిరాన్ని ధ్వంసం చేయడాన్ని సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న ఖండించారు,, అంగన్వాడీ లపై ప్రభుత్వ దాడిని ఖండిస్తూ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిపిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,,,కార్యక్రమశీ నిర్వహిస్తున్న అంగన్వాడీ లపై దాడిలు చేయడం సిగ్గుచేటన్నారు. ముందుగా అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము, విజయవాడ ధర్నా చౌక్ లో తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు నిరవధిక ధర్నా చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామున పోలీస్ బలగాలు హుటాహుటిన నిద్రలో ఉన్న అంగన్వాడీలపై దాడి చేసి టెంట్లు పీకి, గుండుసూదులతో గుచ్చి వేసి అరెస్టు చెయ్యడాన్ని ఖండిస్తు న్నామ న్నారు. అంగనవాడీలకు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం జీతాలు పెంచుతామని సమస్యలు పరిష్కారం చేస్తామనే హామీ మేరకు అనేక సందర్భంలో అధికారులకు నాయకులకు సమస్యలు పరిష్కారం, జీతాలు పెంచాలని, వినతి పత్రాలు ఇచ్చినప్పటికి అధికారులు నాయ కులు స్పందించలేదు. అంగన్వాడీల సమస్యలు చెప్పు కుందామని శాంతియుతంగా విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా చేస్తే మంత్రి అచ్చం నాయడు చర్చిలకు పిలుస్తామని సామరస్యంగా పరిష్కారం చేసుకుందామని మాట ఇచ్చి మంగళవారం తెల్లవారుజామున మహిళలను చూడకుండా టెంట్లు తీసేసి లైట్ ఆపేసి గుండుసూదిలతో గుచ్చి చీకట్లో బలవంతంగా అరెస్టు చేయడం కూటమీ ప్రభుత్వానికి తగదని, ఇది ఎంతవరకు న్యాయమో చెప్పాలని, ఉద్యమాలతోని, అరెస్టుల తోని, నిర్బంధాల తోని, పోరాటాలని ఆపలేరని ఎప్పు టికైనా అంగనవాడీలకి పెరుగుతున్న ధరలకు అనుకూ లంగా జీతభత్యాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆ అరెస్టు





క్రమంలోఆ దాడిలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చెయ్యి విరిగిందన్నారు . ఈ విధంగా చేయడశీ, చేయి విరిచేయడం దాడి చేయడం ఇదేనా మహిళ సాధకారతని?అని నీలాదీశారు.ప్రభుత్వ ఆలోచించి అంగన్వాడీ ల న్యాయమైన డిమండ్లు పరిష్కరించాలని పత్రికా సమావేశంలో డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, బొత్స మోహన్ రావు, బిడ్డక రమణ మూర్తి, ఏ. సీతమ్మ, మోహన్ రావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు


# ఓం శ్రీ సద్గురు వే నమః శ్రీధర శివరామ దీక్షిత అచల గురు సంప్రదాయం

ఏదుల మండలం మార్చి03( వార్త నిర్భయం )

నాగర్ కర్నూల్ మండలం చందువట్ల గ్రామానికి చెందిన ఆశ్రమం పీఠాధిపతులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం శ్రీధర శివరామ దీక్షిత ఆచల గురు సంప్రదాయం తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా చందుపట్ల ఆశ్రమము పీఠాధిపతులు: శ్రీశ్రీశ్రీ పరమానంద శంకర్ నారాయణ స్వాములవారు వారి ఆధ్వర్యంలో పౌర్ణమి కార్యక్రమం చందుపట్ల ఆశ్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆశ్రమ నిర్వహణ అధ్యక్షులు సదానంద వెంకటస్వామి గురుస్వాముల వారి ఆధ్వర్యంలో అఖండ గురుపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి అనేకమంది శిష్యులు హాజరు కావడం జరిగింది. విచ్చేసినటువంటి శిష్యులకే భజన సద్విచారణ



సత్సంగత్యం చందువట్ల అచల ఆశ్రమ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మండలం పెద్ద కొత్తపల్లి ముష్టిపల్లి గ్రామానికి చెందిన భక్తుడుగురుపూజ



వెంకటయ్య ఇంట్లో గురువారం తేదీ05. ఉదయం 11 గంటల నుంచి నైట్ 03 గంటలు గురుపూజ పారాయణం పెద్ద ఎత్తున భక్తులు రాగలరని చందువట్ల ఆశ్రమం పీఠాధిపతుల ద్వారా నిర్వహించిన కమిటీ భక్తులు యొక్క మనవి

# చిన్నారుల సందడితో....హోలీ పండుగ సందడి...

### హోలీ... ఆనంద కేలీ...



దేవరకద్ర ఫిబ్రవరి 3 వార్త నిర్భయం : – రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా చిన్నారులు స్వయంగా సహజరంగులు తయారు చేసుకుని, ఆనంధోత్స వాలతో వేడుకలు జరుపుతు న్నారు. పూలతో, కుంకుమతో, పసుపుతో, రంగులు సిద్ధం చేసుకుని ఒకరిపై ఒకరు చల్లు కుంటూ హర్షతిరేఖాలతో ఆడిపాడారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ పండుగను కౌకుంట్ల మండల కేంద్రంలో చిన్నారులు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకున్నారు. చిన్నారుల నవ్వులు కేరింతలతో



వాతావరణం కళకళలాడింది. పెద్దలు కూడా వారితో కలిసి, పాల్గొని పండగ ఉత్సవాన్ని రెట్టింపు చేశారు. ప్రకృతి స్నేహపూర్వక రంగులతో జరుపుకున్న ఈ హోలీ పండుగ అందరికీ ప్రత్యేక అనుభూతిని అందించింది. కౌకుంట్ల,



దేవరకద్ర, మండలాలతో పాటు వివిధ అన్ని గ్రామాలలోని యువకులు, చిన్నారులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకు న్నారు. కౌకుంట్ల గల్లీలలో, వార్డులలో, కేకలు కొడుతూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకున్నారు.

# సహజ రంగులతో హోలీ వేడుకలు జరుపుకోవడం అభినందనీయం

సూర్యాపేట బ్యూరో మార్చి 3 వార్త నిర్భయం

మానవాళికి హాని చేయని సహజ రంగులతో హోలీ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది తెలిపారు. మంగళవారం హోలీ పండుగలు పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గ్రీన్ క్లబ్ ట్ర స్ట్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలు ప్రశాంత వాతావరణంలో కుల మతాల కతీతంగా హోలీ వేడుకలు జరుపుకోవడం అభినంద నీయమన్నారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ సిద్ధమైన హోలీ రంగులతో వేడుకలు నిర్వహించుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు హోలీ రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, ప్రముఖ న్యాయవాది జి శశిధర్ గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ తో పాటు ముప్పారపు నాగేశ్వరరావు, రాచర్ల



కమలాకర్ , రాచకొండ శ్రీనివాస్, దేవర్శెట్టి నాగరాజు, ఉప్పల శ్రవణ్ కుమార్, ఉప్పల శ్రీదేవి, సువర్ణ లక్ష్మి, హేమమాలిని తదితరులు పాల్గొన్నారు.

# హోళీ వేడుకలో పాల్గొన్న 29వ వార్డ్ కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కెక్కిరేణి నాగయ్య గౌడ్,పల్స వెంకన్న గౌడ్

సూర్యాపేట బ్యూరో మార్చి 3 వార్త నిర్భయం

సూర్యాపేట జిల్లా కేంద్రం లో గల స్థానిక 27,28,29వవార్డ్ లో వార్డ్ ప్రజల మధ్యన హోళీ వేడుకలనులి ఘనంగా జరుపుకోవటం జరిగింది.ఈ సందర్భంగా 29వ వార్డ్ కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లికెక్కిరేణి నాగయ్య గౌడ్,పల్స వెంకన్న గౌడ మాట్లాడుతూ హోళీ అంటేనే రంగుల పండుగ అని,ప్రజల జీవితం లో కూడా సుఖ,సంతోషాల రంగులు నిండాలి అని అభిలషించారు. ఈ కార్యక్రమంలో లిరాపర్తి సైదులు గౌడ్, మండాది గోవర్ధన్ గౌడ్, కెక్కిరేణి ఆనంద్ గౌడ్, రాపర్తి రాము గౌడ్,రాపర్తి జానయ్య గౌడ్, రాపర్తి దుర్గయ్య గౌడ్,తండు పార్శి గౌడ్, రాపర్తి దుర్గా ప్రసాద్ గౌడ్, మామిడి అరవింద్ గౌడ్, బూర సైదులు గౌడ్,బైరు సాయి గౌడ్, జెర్రిపోతుల సైదులు గౌడ్,జెర్రిపోతుల నగేష్ గౌడ్, రాట్ల వెంకన్న పాల్గొన్నారు



## ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

దేవరకద్ర మార్చ్ 3 వార్త నిర్భయం : – ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం దేవరకద్ర మండల పరిధిలోని గురకొండ గ్రానికి చెందిన కావాలి నర్సిములు కొని రోజుల నుండి అనారోగ్యముతో బాధ పడుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ విషయము తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ గురుకొండ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆదేశించడంతో గ్రామ సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని నివాసానికి వెళ్లి పార్థీక దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే మధుసూదానరెడ్డి ఆదే శాల మేరకు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొనరు.





## రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర మార్చ్ 3 వార్త నిర్భయం : – హోలీ పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజ కవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియ జేశారు. రసాయనిక (కెమికల్) రంగులు వినియోగిం చకుండా, పూలు ఔషధ మొక్కలు, ప్రకృతి వనరులతో తయారైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని ప్రజలకు సూచిం చారు. పర్యావరణానికి, మనుషులకు హాని కలిగించే రసాయనిక రంగులను అసలు వాడకూ డదని ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మనందరి బాధ్యత అని పండుగను కూడా పర్యావరణహితంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా పిల్లలు మహిళలు వృద్ధుల ఆరోగ్యన్నీ దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని హోలీ పండుగను ప్రేమ ఐక్యత సౌభ్రాతృత్వానికి ప్రతిగగ మలుచుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు.



## జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం హోలీ సంబరాలు





దేవరకద్ర మార్చి 3 వార్త నిర్భయం : – రంగుల హరివిల్లు హోలీ సందర్భంగా జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం, జిల్లా సేవా సంఘము, ఉమ్మడిగా మహబూబ్నగర్ జిల్లా మెట్టుగడ్డ యందు ఉన్నా ఆర్.పంతు నాయక్ గిరిజన భవనం యందు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కే.శంకర్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందులో కుల ,మత ,భేదా భావాలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఈ రంగుల పండుగ సంబరాలు అందరూ కలిసిమెలిసి సంతోషంగా, ఆనందంగా జరుపుకుంటారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంగారాం , జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ రాథోడ్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ గంగ్యా నాయక్ , గౌరవ అధ్యక్షులు శ్రీ దేవిజ నాయక్ , జిల్లా టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి చంద్ర నాయక్, వర్కింగ్ అధ్యక్షులు శ్రీ హన్మంతు , రాష్ట్ర కార్యదర్శులు శ్రీ శంకర్ చౌహన్, శ్రీ బాలుమహేంద్ర , జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీ శంకర్ , సేవ సంఘము జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ రాజు నాయక్ , , గౌరవ సలహాదారులు శ్రీ నారాయణ , రాములు నాయక్ , ఎంఈఓ రాజు నాయక్ అందరు కలసి ఈ హోలీ పండుగను స్థానిక గిరిజన భవన్లో ఘనంగా నిర్వహించారు.

## వైయస్ జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి.

## కుమారుడి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత.



తాడేపల్లి మార్చ్ 3 (వార్త నిర్భయం)

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వైయస్ జగన్‌కు అందజేసి, వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు.వైయస్ జగన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## చంద్రగ్రహణం కారణంగా దేవాలయాలు మూసివేత



దేవరకద్ర మార్చి 3 వార్త నిర్భయం : – దేవరకద్ర మున్సిపాలిటీ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో ఆలయాలు మూసి వేశారు. మంగళవారం చంద్రగ్రహణం మధ్యాహ్నం మూడు గంటల 20 నిమిషాల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉండనుంది. గ్రహణ కాలంలో ఆలయాలను మూసి నిత్య పూజలను నిలిపివేశారు. గ్రహణ విడుపు అనంతరం ఆలయాలను శుద్ధిచేసి పూజలను ప్రారంభించారు.

## ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే లాభామా?

### నష్టమా? నిపుణుల సూచన ఇదే!

ప్రస్తుతం చాలామంది ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలను కలిగి ఉన్నారు. ఇవి డబ్బు నిర్వహణను సులభతరం చేస్తాయి, బ్యాకప్‌గా ఉంటాయి, ప్రత్యేక ఆఫర్లను అందిస్తాయి. అయితే, ప్రతి ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్, వార్షిక ఛార్జీలు, పన్ను చిక్కుల వంటి నష్టాలు కూడా ఉన్నాయి.ప్రస్తుతం చాలా మంది ఒకే బ్యాంక్ ఖాతాతో కాకుండా రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను నిర్వహిస్తున్నారు. సాలరీ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్, బిజినెస్ అకౌంట్, కరెంట్ అకౌంట్ ఇలా అవసరాల ప్రకారం ఖాతాలు పెరుగుతున్నాయి. అయితే ఎక్కువ అకౌంట్లు కలిగి ఉండటం లాభదాయకమా లేదా భారమా అన్నది పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. లాభాల విషయానికి వస్తే ఖర్చుల నియంత్రణ సులభమవుతుంది. ఉదాహరణకు జీతం కోసం ఒక ఖాతా, సేవింగ్స్ కోసం మరో ఖాతా ఉంచితే డబ్బు నిర్వహణ క్రమబద్ధంగా ఉంటుంది. ఒక బ్యాంక్‌లో సర్వర్ సమస్యలు వచ్చినా, మరో ఖాతా ద్వారా లావాదేవీలు కొనసాగించవచ్చు. అలాగే కొన్ని బ్యాంకులు అధిక వడ్డీ లేదా ప్రత్యేక ఆఫర్లు ఇస్తాయి కాబట్టి వాటిని ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. భద్రత పరంగా కూడా మొత్తం డబ్బు ఒకే చోట కాకుండా విభజించి ఉంచడం కొంతవరకు రిస్క్ తగ్గిస్తుంది.

# మున్సిపల్ ఛైర్మన్ భర్తకు సన్మానం.

**అమరచింత పెద్ద చెరువును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ భర్త జింక రవి.**



అమరచింత మార్చి3 (వార్తా నిర్భయం)

అమరచింత పెద్ద చెరువు అభివృద్ధికి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ చైర్ పర్సన్ భర్త జింక రవి అన్నారు అమరచింత పట్టణ అభివృద్ధిలో భాగంగా అమరచింత పెద్ద చెరువును పరిశీలించిన అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ భర్త జింక రవి, వారిని ఆత్మీయంగా సన్మానించుకున్న అమరచింత మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో అమరచింత మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సంఘం అధ్యక్షులు టి.రవి కాంత్,ఉపాధ్యక్షులు.– రమేష్ ముదిరాజ్ ,కోశాధికారి – తెలుగు తిరుమలేష్,ప్రధాన కార్యదర్శి–జలగరి శ్రీనివాసులు, సభ్యులు /డైరెక్టర్స్ వెంకటన్న,టీ.రాఘవేంద్ర,జలగరి రామూర్తి ,కర్నె శ్రీనివాసులు,కోళ్ళ ఆంజనేయులు,టి.వి.పెద్ద నాగరాజు, గుండాల రాజు మరియు సభ్యులు చిన్న నాగరాజు, తెలుగు రమేష్, వెంకట్ రాములు, శ్రీనివాసులు, రాజేష్ ,అఖిల్, వినయ్, నవీన్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి గారు మాట్లాడుతూ అమరచింత పెద్ద చెరువు దగ్గర ఉన్న చెరువు కట్టకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న గారి సహకారంతో మూడు కోట్ల రూపాయలతో త్వరలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, పెద్ద చెరువుపై ఆధారపడిన మత్స్య కార్మికుల అభివృద్ధికి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సహకారంతోఅన్నివిధాల సహకరిస్తామని వారు తెలియచేశారు.

## మార్చి 27న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరే ట్స్ ముందు నిరసన దీక్ష కరపత్రం విడుదల





దేవరకద్ర మార్చి 3 వార్త నిర్ణయం : – మార్చి 9న అన్ని జిల్లా కలెక్టర్స్ కు సంక్షేమ పథకాల అమలుకై మోమోరండాలు ఇవ్వాలి. సుదీర్ఘ పోరాటం త్యాగాలు అలుపెరుగని ఆశయ ఫలితం ఏబిసిడి వర్గీకరణ నవతీరం చేరుకున్నది. ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ పలాలను జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సినవాటను సాధించుకునేందుకుమేడి పాపన్న మాదిగ నాయకత్వంలో మరో చరిత్ర ఆత్మక పోరాటానికి సమయం ఆసన్నమైంది ప్రభుత్వాలు మారాయి కానీ మాదిగల తలరాతలు మాత్రం మారలేదు. గత ప్రభుత్వాల మోసాలను తిప్పి కొట్టి మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగ జాతికి నిరాశే ఎదురవుతుంది. చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా వచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం ఎక్కడ?12 లక్షల ఆర్థిక సాయం ఆమె ఏమైంది? నిధులు లేని ఎస్సీ కార్పొరేషన్కు చైర్మన్ నియమించారు. కానీ, నిధుల ఊసే లేదు. భూముల దోపిడి లీడ్ క్యాంప్ భూములు దళితుల అసైన్డ్ భూములు నేడు అన్యాక్రాంతం అవుతున్నాయి. నిరుద్యోగ మోసం: రుణాల పేరుతో అప్లికేషన్లు చేయించుకొని నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. మిత్రులారా! మన వాటా మనం అడిగితేనే వస్తుంది. పోరాడితేనే దక్కుతుంది! నిరాహార దీక్ష పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కే రాజు, మాజీ వార్డ్ మెంబర్ అంబేద్కర్, మెకానిక్ అంజయ్య, వాసు నాగరాజు చంద్రశేఖర్ వెంకటేష్ దితరులు పాల్గొన్నారు.

# సాయి ప్రియ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- వైద్య శిబిరాన్ని నిర్వహించిన లీత చారిటబుల్ ట్రస్ట్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంస్థ..**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి, ట్రస్ట్ సభ్యులకు అభినందనలు..**





హైదరాబాద్ బ్యూరో,జనవరి 3 (వార్త నిర్భయం)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలో ని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పర్వతాపూర్ సాయి ప్రియ కాలనీ రోడ్ నెంబర్ 05 లో లీత చారిటబుల్ ట్రస్ట్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీతా చారిటబుల్ ట్రస్ట్ పెద్దలు డాక్టర్ చిరంజీవి,డాక్టర్ కమల చిరంజీవి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి బిపి, షుగర్, రక్త పరీక్షలు, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్స్రే, ఈసీజీలతో పాటు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక వైద్య చికిత్సలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి లీత చారిటబుల్ ట్రస్ట్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి నలుగురిపై సస్పెన్షన్ వేటు.

**రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.**



జడ్చర్ల మార్చి 3 (వార్త నిర్భయం)

జడ్చర్ల జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిలో

పోస్టుమార్టం నిమిత్తం వచ్చిన శవాన్ని కుక్కలు పీక్కుని తిన్న ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై విచారణ చేపట్టేందుకు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడు. ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రకళ, డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారని గుర్తించారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రకళ, ఆర్ఎంవో హరినాథ్, డ్యూటీ డాక్టర్ మునీషా, ఎంఎనీ రవిప్రకాష్లపై సస్పెన్షన్ వేటు విధించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆసుపత్రి నిర్వహణ తీరులో ఆసుపత్రి సూపరింటెండెంట్ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని.. గత ఆరు నెలల క్రితమే పోస్టుమార్టం గది ఆసుపత్రికి కాంట్రాక్టర్ అప్పగించినా కూడా, నూతన పోస్టుమార్టం గదిలో పోస్టుమార్టం నిర్వహించకపోవడంతో పాటు నూతనంగా వచ్చిన ఫ్యూచర్లను ప్రారంభించకపోవడంతోనే నేడు ఈ ఘోరమైన ఘటన జరిగినట్లు ఆయన వివరించారు. దీంతోపాటు ఆసుపత్రిలో వైద్యుల పనితీరు సరిగా లేదని, ఆస్పత్రి నిర్వహణ తీరు సరిగా లేదని అన్నారు.

ఈ ఘటనపై కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు